ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 22.01.2025 సమయం. 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రంలో అత్యాధునిక ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ ను నెలకొల్పేందుకు రాష్ట్ర ప్రభుత్వం "కంట్రోల్ ఎస్ డేటా సెంటర్స్ లిమిటెడ్ సంస్థతో" అవగాహన కుదుర్చుకుంది.
2. రాష్ట్రంలో చివరి లబ్ధిదారుడి వరకూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని రాష్ట్రపౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.
3. రాష్ట్ర ప్రభుత్వం కొత్త పథకాలకు లబ్ధిదారులను ఎంపిక చేసేందుకే అన్ని గ్రామాల్లో గ్రామ సభలను నిర్వహిస్తున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.
4. 2025-26 మార్కెటింగ్ సీజన్ కు గాను ముడి జనప నార కనీస మద్దతు ధరను పెంచుతూ కేంద్ర కేబినేట్ ఈ రోజు నిర్ణయం తీసుకుంది.

--------------------------------

**AI DATA CENTRE**

రాష్ట్రంలో అత్యాధునిక ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ ను నెలకొల్పేందుకు రాష్ట్ర ప్రభుత్వం కంట్రోల్ ఎస్ డేటా సెంటర్స్ లిమిటెడ్ సంస్థతో అవగాహన కుదుర్చుకుంది. ఈ

క్లస్టర్ ఏర్పాటుకు ఆ సంస్థ 10 వేల కోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టడానికి దావోస్ లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక ఫోరంలో ఒప్పందం కుదుర్చుకుందని ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది. 400 మెగా వాట్ల సామర్థ్యం గల ఈ సెంటర్ ఏర్పాటైతే ప్రత్యక్షంగా, పరోక్షంగా 3 వేల 600 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఈ సందర్భంగా ఐటీ శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో డిజిటల్ మౌలిక సదుపాయల అభివృద్ధిలో ఈ సెంటర్ మరో మైలురాయిగా నిలుస్తుందని ఈ ప్రాంతంలో ఐటి సేవలు బలోపేతం అవుతాయని చెప్పారు. కాగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో సహకారం పంచుకోవడం గర్వంగా ఉందని కంట్రోల్ ఎస్ సీఈఓ శ్రీధర్ పిన్నపురెడ్డి తెలిపారు.

**PN**

------------------------------

**సరఫరాల శాఖ మంత్రి**

రాష్ట్రంలో చివరి లబ్ధిదారుడి వరకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని రాష్ట్రపౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు లతో కలిసి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో నిర్వహించిన గ్రామ సభ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హత ఉన్న చివరి వ్యక్తి వరకు రేషన్ కార్డు ఇచ్చే వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని, రాజకీయాలకు అతీతంగా రేషన్ కార్డులు జారీ చేస్తున్నామన్నారు. దరఖాస్తు

ఇచ్చిన వెంటనే విచారించి అర్హత మేరకు కార్డులు మంజూరు చేస్తామని అన్నారు.

---------------- BYTE -------------

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, గ్రామ సభలలో ప్రతిపక్ష పార్టీ నాయకులు అవసరమైన సలహాలు సూచనలు అందించాలని కోరారు.

**PTC**

---------------------

**CM CII**

మానవ ప్రగతే జీవితం అని, ప్రజలు, వస్తువులను తరలించే సమయం, ఖర్చును విశ్లేషించడం ద్వారా ఏదైనా నగరం భవిష్యత్తును అంచనా వేయవచ్చునని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పట్టణ సంచార భవిష్యత్ ఫ్యూచర్ ఆఫ్ అర్బన్ మొబిలిటీపై దావోస్ లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక ఫోరం సిఐఐ-ఐఎంసి రౌండ్‌టేబుల్ సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ... రాష్ట్రంలో పట్టణ రవాణా, మౌలిక సదుపాయాలను మార్చడానికి కృషి చేస్తున్నామని అన్నారు. సంచార సమయం, వ్యయాన్ని తగ్గించగల నగరాలు ప్రపంచ నేతలుగా అవతరిస్తాయని ఆయన అన్నారు. హైదరాబాద్‌లో పట్టణ సంచారాన్ని పెంపొందించడానికి అమలు చేస్తున్న ముఖ్యమైన ప్రణాళికలను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వివరించారు. ఇందులో భాగంగా హైదరాబాద్ మెట్రోను 100 కి.మీలకు పైగా విస్తరించనున్నట్లు తెలిపారు.

**PN**

------------------------------

**మహబూబ్ నగర్**

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పేదల వైద్యానికి అత్యధిక ప్రాధాన్యతను ఇస్తూ ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేస్తున్నామని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి  దామోదర రాజనర్సింహ అన్నారు... మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండల కేంద్రంలో 35 కోట్ల రూపాయలతో  నిర్మించనున్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రికి మంత్రి స్థానిక ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి తో కలిసి ఈరోజు భూమి పూజ చేశారు.. ఈ సందర్భంగా దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ వచ్చే ఏడాది నాటికి ఆసుపత్రి నిర్మాణాన్ని పూర్తి చేస్తామని తెలిపారు. దేవరకద్రలో 100 పడకల ఆసుపత్రి పూర్తయితే నియోజకవర్గంలోని పేదలకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.. రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని కాపాడేందుకు ప్రతి 30 కిలోమీటర్లకు ఓ ట్రామా కేర్  సెంటర్ ను ఏర్పాటు చేయబోతున్నట్లు రాజనర్సింహ్ తెలిపారు.

**పీటీసీ**

------------------

**REVIEW**

ఈరోజు హైదరాబాద్‌లోని సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించి, హైకోర్టు భవనాలు, న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్, ఉస్మానియా హాస్పిటల్, ఉత్తర రీజినల్ రింగ్ రోడ్

ఇందిరా మహిళా శక్తి భవనాలు, యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాలల పనుల పురోగతిని సమీక్షించారు. కొత్త ఉస్మానియా ఆసుపత్రి, అకడమిక్ బ్లాకులు, రెసిడెన్షియల్, సర్వీస్ జోన్ల ప్రణాళికలపై ప్రధాన కార్యదర్శి చర్చించారు. ఈ ప్రాంతంలోని పెట్రోల్ బంకల తరలింపు సమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ, పౌరసరఫరాలు, పోలీసు శాఖలతో సంయుక్తంగా పరిశీలన చేయాలని హైదరాబాద్ కలెక్టర్‌ను కోరారు.

**PN**

----------------------------

**RECYCLING**

రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంచత్రి దనసరి అనసూయ సీతక్క ఈ రోజు మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా పిర్జాదీ గూడ నగర పాలక సంస్థ పరిధిలో  పర్వతపూర్ డంపింగ్ యార్డ్ వద్ద అత్యాధునిక రీ సైక్లింగ్ పార్కుకు ప్రారంభోత్సవం చేశారు. ఐటీసీ మద్దతు తో అమలైన ఈ చర్య  ఆ ప్రాంతంలో వ్యర్థ ప్రదార్థాల నిర్మూలన, నిర్వహణను పెంచుతుంది. ఈ పార్కులో వ్యర్థ పదార్థాలను సేకరించి, వర్గీకరించి, వ్యర్థాలను శుభ్రం చేస్తుంది. తద్వారా వ్యర్థ పదార్థాల నిర్మూలనకు దోహదపడుతుంది.  ఈ సందర్బంగా సీతక్క మాట్లాడుతూ... ఈ చర్యను అభినందించారు. రాష్ట్రంలోని అన్ని పురపాలికలు, నగర పాలక సంస్థల్లో ఇటువంటి కార్యక్రమాలు అమలు కావాలని కోరారు. వ్యర్థ పదార్థాల సవాళ్లను సమర్థంవంతగా ఎదుర్కొనేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఇటువంటి చర్యలను అమలు చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు.

PN

--------------------------

**GRAM SABHAS**

జనవరి 26 నుంచి నాలుగు పథకాల అమలుకు ముందు  గ్రామసభలు లబ్ధిదారులను ఎంపిక చేస్తారు. నిన్న రాష్ట్రవ్యాప్తంగా 3410 పంచాయతీల్లో గ్రామసభలు జరిగాయి. ఈరోజు హైదరాబాద్‌లో పంచాయితీరాజ్ శాఖ మంత్రి అనసూయ సీతక్క మీడియాతో మాట్లాడుతూ చాలా చోట్ల గ్రామసభలు ప్రశాంతంగా జరుగుతున్నాయని, రాష్ట్రంలో పదేళ్ల తర్వాత గ్రామసభలు నిర్వహించడంతోపాటు గత హయాంలో లేనివిధంగా గ్రామసభల్లో లబ్ధిదారులను గుర్తిస్తున్నందున ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు.

**MSL**

------------------------------

**వనపర్తి జిల్లా**

అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే సంక్షేమ పథకాలను అందించాలని రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశ్యమని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి. చిన్నారెడ్డి అన్నారు. ఈరోజు రెండవ రోజు గోపాల్ పేట్ మండలంలోని తాడిపర్తి గ్రామంలో నిర్వహించిన గ్రామ సభకు చిన్నారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ప్రజల సమక్షంలో అర్హులైన వారి  గుర్తించి జాబితా రూపొందిస్తున్నారన్నారు.

**పిటిసి/వనపర్తి**

-------------------------

**ఖమ్మం**

రాష్ట్ర ప్రభుత్వం కొత్త పథకాలను అమలు చేయనున్న నేపథ్యం లో ఈ పథకాలకు అర్హులను ఎంపిక చేసేందుకే తిరిగి  అన్ని గ్రామాల్లో గ్రామ సభలను నిర్వహిస్తున్నారని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఖమ్మం జిల్లా  పాలేరు నియోజవర్గంలోని నేలకొండపల్లి మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో జరిగిన గ్రామ సభల్లో దరఖాస్తు చేసుకున్న వారికి ఈ నెల 26 నుంచి అమలు కాబోతున్న నాలుగు పథకాల జాబితాలో పేర్లు లేని పక్షంలో వారి కోసమే మళ్లీ ఈ గ్రామ సభలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. నాలుగు రోజులు పాటు విడతల వారీగా ఆయా గ్రామాల్లో జరిగే గ్రామ సభల్లో దరఖాస్తు చేసుకునే వారిలో నిజమైన అర్హులు ఉంటే వారికి వెంటనే పథకాలను అందించడం జరుగుతుందన్నారు. అర్హులైన ప్రతి పేదవానికి ఈ ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందని మంత్రి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు.

**PTC**

------------------------------

**నల్లగొండ జిల్లా**

ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఆత్మీయ భరోసా వంటి పథకాలపై లబ్ధిదారుల జాబితాల పేరుతో సామాజిక మాధ్యమాలు, గ్రామాలలో విడుదల చేస్తున్న బోగస్ జాబితాలను ఎవరు నమ్మవద్దనీ నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు.. నల్గొండ జిల్లాలోనీ కొన్ని గ్రామపంచాయతీలు, మున్సిపల్ కేంద్రాలలో లబ్ధిదారుల వివరాల జాబితా అంటూ గ్రామాలు, సామాజిక మధ్యమాలలో సర్క్యులేట్ చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందనీ, ఇలాంటి విషయాలను ప్రజలు నమ్మి మోసపోవద్దని సూచించారు..

**పిటిసి/నల్లగొండ**

------------------------------

**HC**

నల్గొండలో ఈ నెల 28న ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు రైతు మహాధర్నాను నిర్వహించుకోవడానికి బీఆర్ఎస్ పార్టీకి హైకోర్టు అనుమతి మంజూరు చేసింది. క్లాక్ టవర్ సెంటర్ లో జరిగే ఈ ధర్నాలో బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు పాల్గొంటారు. కాగా గతంలో ఈ ధర్నాకు పోలీసులు అనుమతి తిరస్కరించడంతో బీఆర్ఎస్ హై కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది.

**పీటీసీ/నల్గొండ**

-----------------------------

**CABINET**

2025-26 మార్కెటింగ్ సీజన్ కి ముడి జనప నార కనీస మద్దతు ధరను పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈరోజు న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.. కేంద్ర వాణిజ్యం, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్, క్యాబినెట్ నిర్ణయాలను తెలిపారు. ముడి జూట్‌కు క్వింటాల్‌కు ఐదు వేల 650 రూపాయల మద్దతు ధరను నిర్ణయించినట్లు చెప్పారు. ఇది మునుపటి మార్కెటింగ్ సీజన్ 2024-25తో పోల్చితే 315 రూపాయలు ఎక్కువని అన్నారు. ఇందు వల్ల జూట్ పరిశ్రమపై ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఆధారపడిన 40 లక్షల రైతు కుటుంబాలకు ప్రయోజనం కలుగుతుందని అన్నారు. జాతీయ ఆరోగ్య మిషన్ కింద సాధించిన ప్రగతిని కేంద్ర మంత్రివర్గం సమీక్షించిందని మంత్రి తెలియజేశారు. గతంలో నిర్ణయించిన విధంగానే మరో రెండేళ్లపాటు దీని అమలును కొనసాగించాలని కేంద్ర మంత్రివర్గం నిర్ణయించిందని పీయూష్ గోయల్ తెలిపారు.

**NSD**

**-----------------------------**



**AI DATA CENTRE:** Control S Data Centres Limited has signed a Memorandum of Understanding (MoU) with Telangana government to establish a State-of-the-Art AI data centre cluster in the State. The agreement was formalised during the World Economic Forum in Davos, with an investment commitment of 10,000 crore

rupees, according to an official statement today. The upcoming data centre cluster will have a capacity of 400 megawatts. This ambitious project is expected to create approximately 3,600 direct and indirect employment opportunities. Speaking on the occasion, State IT Minister Sridhar Babu highlighted that establishment of AI data centre will mark a significant milestone in strengthening Telangana's digital infrastructure. He said that it will boost IT services and enhance employment opportunities in the region. Control S CEO Sridhar Pinnapureddy expressed pride in collaborating with Telangana government, the statement added. PN 12

**RECYCLING:** State Panchayat Raj Minister Danasari Anasuya Seethakka inaugurated a State-of-the-Art Central Recycling Park at the Parvathapur dumping Yard under the jurisdiction of Peerzadiguda Municipal Corporation in Medchal Malkajgiri district. The initiative, supported by ITC, aims to enhance waste management practices in the region. The recycling park has been established to collect, segregate, and clean garbage, contributing to eradication of waste. Speaking at the event, Minister Seethakka praised the initiative and emphasised the need to replicate such programs across all municipalities and corporations in the State. The government is committed to implementing such initiatives State wide to address waste management challenges effectively," the minister said. PN 10

**JATARA**: Keslapur village in Indervelli mandal of Adilabad district is getting ready for 'Nagoba jatara', the famous annual tribal fair of the Mesram clan of Gonds. The Jatara will be held from January 28 to February 4. With less than a week to go for the mega religious event, the district administration is making arrangements to ensure smooth conduct of the jatara. The jatara will begin with 'Varooli Prathishta' (making of Nagoba's sacred anthill of clay) followed by 'Nagoba Mahapuja' at 10 on the night of 28th of this month. A host of traditional rituals and religious activities will be held at the Nagoba (the serpent God) temple as part of the tribal fair. The Nagoba darbar (the traditional grievance redressal meeting) will be held in Keslapur village on January 31, official sources said. The jatara will draw Adivasi Gonds from far off places including neighbouring Maharashtra. Meanwhile, Adilabad Collector Rajarshi Shah released a wall poster of 'Nagoba jatara' at Collectorate today. PTC/NRML 13

**CM-CII:** Chief Minister Revanth Reddy said "mobility is life," and highlighted the future of any city can be predicted by analyzing the time and cost of moving people and goods. In his speech at the World Economic Forum's CII-HMC Roundtable on the future of urban mobility, Revanth Reddy shared his vision for transforming urban transportation and infrastructure in the State. He said cities that can reduce the time and cost of mobility will emerge as global leaders. Focusing on The Chief Minister outlined significant plans to enhance urban mobility in Hyderabad and this include expanding Hyderabad Metro to over 100 km. He also spoke about constructing a 360 km Regional Ring Road, linking major towns and villages in the State, along with a Regional Ring Railway to complement this network. He said with these bold steps, Telangana aims to make Hyderabad the fastest-growing and greenest city in world. PN 12

**KAVITHA:** BRS MLC K Kavitha held Congress party leaders responsible for decades of pollution in the Musi River. She stated the congress leaders were turning the Musi River into their ATM for siphoning funds to Delhi through the much-touted Rejuvenation Project.Speaking to the media at Bhongir today, Kavitha said the Musi Riverfront development and rejuvenation was initiated by former Chief Minister Chandrashekhar Rao with plans to spend 25,000 crore rupees, including the establishment of 31 sewage treatment plants (STPs) along the Musi River, to reduce its pollution. However, she alleged Congress government had inflated the estimates from 50,000 crore to 1.5 lakh crore rupees.PTC/YB 9

**CABINET:** The government has decided to increase the Minimum Support Price for raw Jute for marketing season 2025-26. Briefing media in New Delhi today about the Cabinet decisions, Union Commerce and Industry Minister Piyush Goyal said MSP of five thousand 650 rupees per quintal for raw jute will be provided

which is 315 rupees more in comparison to previous marketing season 2024-25. He said, this will help 40 lakh farm families directly or indirectly depended on Jute Industry. The Minister informed that the Union Cabinet reviewed the progress achieved under the National Health Mission. He added that Union Cabinet decided to continue its implementation for another two years as decided earlier. NSD 9



**GRAM SABHAS:** The Gram Sabhas will decide the beneficiaries ahead of implementation of four schemes from January 26. Yesterday Gram Sabhas have been held at 3410 gram panchayats across the State. Panchayt Raj minister Anasuya Seetakka informed media during an interaction in Hyderabad today that Gram Sabhas are being held peacefully at many places. She opined that the people are happy as Gram Sabhas are being held in the State after 10 years and beneficiaries are being identified at the Gram Sabhas unlike during the previous regime. MSL 7

**REVIEW:** Chief Secretary Santhi Kumari held a meeting and reviewed the status of progress of works of High Court Buildings, Telangana Bhavan in New Delhi, Osmania Hospital, Regional Ring Road (North), Indira Mahila Shakti Buildings and Young India Integrated Residential Schools with senior officials at Secretariat in Hyderabad today. Chief Secretary discussed plans of new Osmania hospital, academic blocks, residential and service zones and asked the Hyderabad Collector to have a joint inspection with the revenue, civil supplies and police department to resolve the issues of shifting of petrol bunks in the area. She informed that construction of 16 Indira Mahila Shakti Buildings has already begun. She directed Secretary Education to work out modalities for administration and academic structure management of Young India Integrated Residential Schools. The meeting

also discussed on construction of proposed Telangana Bhavan and status of land acquisition in respect of Regional Ring Road. PN 13

**Eatala:** Former Minister and Malakjgiri BJP MP Eatala Rajender alleged State government machinery including Revenue and Police failed to protect poor people from land grabbers in and around Hyderabad city. At a press conference at party office in Hyderabad today the MP asserted that he had total confidence in Courts, but accused government machinery of openly conniving with land grabbers. He said he will stand by the poor people and will complain to Chief Minister, Chief Justice of High Court, Lok Ayukta and Human Rights Commission on the same. He justified his assault on a real estate agent in Pocharam municipality in Medchal-Malakjgiri district as he was provoked into the act because he forcibly occupied a hapless woman's land. MSL**(only Urdu) 10**



**HC:** The High Court has granted permission for the Rythu Maha Dharna by the BRS in Nalgonda, to be held from 11 am to 2 pm on 28th of this month. BRS working president KT Rama Rao will participate in the Maha Dharna at Clock Tower Centre. After the police denied permission, the BRS approached the High Court. PTC/NLG 4

**HEADLINES**

1. Control-S Data Centres Limited signs a Memorandum of Understanding (MoU) with Telangana government to establish a State-of-the-Art AI data centre cluster in the State
2. Chief Minister Revanth Reddy says "mobility is life," and highlighted future of any city can be predicted by analyzing the time and cost of moving people and goods.

3. Union government increases the Minimum Support Price to 650 rupees per quintal for raw Jute for marketing season 2025-26.
4. Panchayati Raj Minister Seethakka says Gram Sabhas will decide the beneficiaries ahead of implementation of four schemes from January 26.

**ORDER**

AI DATA CENTRE – CM CII – CABINET –RECYCLING -

**BREAK**

REVIEW - EATALA – KAVITHA – GRAM SABHA – JATARA – HC – OTHER ITEMS IF ANY....